بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 08.03.2024 (Telugu)**

# ఉహద్ యుద్ధంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ ఆమోదం, అనుచరులు, స్త్రీ అనుచరుల (రజి) త్యాగాలు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అభిమానం గురించి విశ్వాసభరితమైన ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 08.03.2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఉహద్ యుద్ధంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుడైన హజ్రత్ సాద్ (రజి) దుఆ ఆమోదం కొరకు చేసిన దుఆ ఆమోదం పొందిన సంఘటన ప్రస్తావన ఇట్లు లభిస్తుంది. ఆయిషా బిన్తె సాద్ (రజి) తమ తండ్రి హజ్రత్ సాద్ (రజి) ఆధారంగా ఇట్లు ఉల్లేఖించారు. హజ్రత్ సాద్ (రజి) ఇట్లు తెలిపిరి. ప్రజలు (అవిశ్వాసులు) తిరిగి దాడి చేసినప్పుడు నేను (మనసులో) ఇట్లనుకొంటిని. నేను వారిని నాకు దూరం నెట్టివేయుదును లేదా నేను స్వయంగా మోక్షం పొందుదును అనగా అమరత్వం పొందుదును. అకస్మాత్తుగా ఒక ఎర్రటి ముఖం గల వ్యక్తిని నేను చూశాను. అన్యారాధకులు అతనిపై విజయం సాధిస్తున్న తరుణంలో అతడు తమ చేతి నిండా చిన్న రాళ్లను వారిపై విసిరి వేసెను. ఇంతలోనే అతని మధ్య మరియు నా మధ్య మిఖ్దాద్ వచ్చిరి. వారిట్లు తెలిపిరి. ఆ వ్యక్తి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం. నిన్ను పిలుస్తున్నారు. అప్పుడు నాకెలాంటి బాధ కలగనట్లు అనిపించెను. నేను తక్షణమే నిలబడి వారి స.అ.స. వద్దకు చేరుకున్నాను. వారు స.అ.స. నన్ను తమ ముందు కూర్చొనబెట్టుకున్నారు. నేను బాణాలు విసరడం మొదలెట్టాను. అప్పుడు నేనిట్లు దుఆ చేస్తుంటిని. ఓ అల్లాహ్!ఇది నీ బాణమే. దీనిని నువ్వు నీ శత్రువుకు తగిలేటట్లు చేయుము. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనేవారు. ఓ అల్లాహ్! సాద్ (రజి) దుఆను ఆమోదించుము. ఓ అల్లాహ్! సాద్ (రజి) బాణం సూటీగా తగిలేటట్లు చేయుము. ఓ సాద్ (రజి) నీ కొరకు నా తల్లి దండ్రులు త్యాగమడుదురు గాక! దీని గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. సాద్ బిన్ వఖ్ఖాస్ (రజి) తమ చివరి శ్వాస వరకు ఈ పదాలను ఎంతో గర్వంగా చెప్పుకునేవారు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశంతో హజ్రత్ ఉమర్ (రజి) అవిశ్వాసుల దాడులను ఎలా విఫలం చేశారు. దీని గురించి ఇట్లు ప్రస్తావన లభిస్తుంది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల బృందంతో కలిసి పర్వతం పైన ఉన్నప్పుడు అకస్మాత్తుగా ఖాలిద్ బిన్ వలీద్ నాయకత్వంలో ఖురైష్‌ల ఒక బృందం పర్వతం పైకి చేరుకొనెను. శత్రువును పర్వతం పైన చూసినప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! వీరు మా పై విజయం

సాధించకూడదు! ఓ అల్లాహ్! నువ్వు తప్ప మాకెలాంటి శక్తి యుక్తులు లేవు. అప్పుడు వెంటనే హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (రజి) వలసదారుల ఒక బృందంతో కలిసి వారిని ఎదురించి, వారిని వెనక్కి నెట్టి వేస్తూ అనివార్యంగా వారు పర్వతం దిగేటట్లు చేసిరి. ఈ సంఘటన గురించి అల్లాహ్ తఆలా ఆదేశమిట్లు అందెను. وَلَا تَهِنُوْا وَلَا تَحْزَنُوْا وَاَنْتُمُ الْاَعْلَوْنَ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ అనగా బలహీనతను కనబరచకుము, శోకింపకుము. మీరు విశ్వాసులైనచో మీ స్థితియే ఉన్నతముగా నుండును.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గాయాలపాలైనను అనుచరుల (రజి) గురించి చింతించిన విషయంను తెలుపుతు హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు తెలిపిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) ఎప్పుడైనా ఉహద్ రోజు గురించి మాట్లాడినప్పుడు ఆ రోజును తల్హా (రజి) తన సొంతం చేసుకొనెని చెప్పేవారు. అనంతరం ఆయా వివరాలను ఇట్లు తెలిపేవారు. ఉహద్ యుద్ధంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తిరిగి చేరుకున్న వారిలో నేను ఒకడిని. వారి స.అ.స. ముందటి రెండు దంతాలకు ప్రక్కనున్న దంతం విరిగినట్లు నేను చూశాను, ముఖానికి గాయాలు తగిలెను. తల రక్షణ కవచపు రెండు శిలలు వారి స.అ.స. పవిత్ర చెంపలకు కుచ్చుకొనెను. మీరు తమ సహచరుడైన తల్హాకు సహాయం చేయండని వారు స.అ.స. అనిరి. హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి. ఈ సంఘటనలలోని కొన్నిటిని ఇంతకుముందే ప్రస్తావించాను. కాని కొన్ని విషయాలు క్రొత్తగా వస్తుంటాయి. కొన్ని క్రొత్త వాక్యాలు మరొక కోణంలో ఉంటాయి. అందుకే వాటిని నేను మరల ప్రస్తావిస్తున్నాను.

మదీనా మహిళల సహనం, ఓర్పును సూచించు కొన్ని సంఘటనలు గలవు. ఉహద్ యుద్ధం తర్వాత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరిగి వచ్చినప్పుడు హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి) భార్య హమ్న బిన్తె జహ్ష్ (రజి)కు ప్రజలు ఆమె సోదరుడు, మామయ్య అమరులైన వార్త అందించగా ఆమె ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్ చదివిరి. కాని ఆమెకు ఆమె భర్త అమరులైన విషయం తెలుపగా రోధించడం మొదలు పెట్టిరి, ఆందోళన చెందుతు ఇట్లనిరి. ఓ విచారం! నువ్వు ఇలా ఎందుకు మాట్లాడినావని వారు స.అ.స. ప్రశ్నించగా హమ్న (రజి) ఇట్లు బదులిచ్చిరి. కేవలం భర్త పట్ల ఇలా అన్నాను. ఎందుకనగా అతని అనాథ పిల్లలు నాకు గుర్తుకొచ్చి, నేను ఆందోళనకు గురైతిని. ఈ ఇబ్బందికర స్థితిలో ఈ మాటలు నా నోటితో వెలువడినవి. ఈ మాటను విని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్అబ్ (రజి) సంతానం కొరకు ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! వీరి సంరక్షకులు, పెద్దలు వీరిని కరుణింతురు గాక! వీరితో మంచిగా వ్యవహరింతురు గాక!

హజ్రత్ హింద్ (రజి) తమ భర్త, సోదరుడు, కుమారుడు అమరులైన విషయం తెలిసినప్పుడు ఆమె ఆ ముగ్గురిని ఒంటెపై వేసుకొని సమాధి చేయుటకు మదీనా వైపు బయలు దేరిరి. ఒంటెను మదీనా వైపు తిప్పినప్పుడు అది కదలకుండా క్రింద కూర్చునేది. కాని ఉహద్ మైదానం వైపు త్రిప్పినప్పుడు త్వర త్వరగా నడవడం మొదలు పెట్టేది. హజ్రత్ హింద్ (రజి) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని ఈ విషయం తెలిపిరి. వారు స.అ.స. ఇట్లనిరి. ఈ ఒంటే దైవాదేశంతో నడుస్తుండెను. మదీనా వైపు వెల్లకుండా ఉహద్ వైపు వెళ్లాలని దీనిని అల్లాహ్ తఆలా నియమించెను. వారు స.అ.స. ఇంకా ఇట్లడిగిరి. యుద్ధంకు బయలు దేరుతున్నప్పుడు నీ భర్త ఏమైనా అన్నాడా! హజ్రత్ హింద్ (రజి)

ఇట్లు బదులిచ్చెను. అతడు (నా భర్త) ఉహద్ వైపు బయలుదేరుతున్నప్పుడు ఖిబ్లా వైపు తిరిగి ఇట్లనెను. ఓ అల్లాహ్! నన్ను పశ్చత్తాప స్థితిలో నా కుటుంబ సభ్యుల వైపు తిరిగి పంపకుము! నాకు అమరత్వం ప్రసాదించుము. అందుకే ఒంటె నడవలేదని వారు స.అ.స. బదులిచ్చిరి. ఇంకా వారు స.అ.స. ఇట్లనిరి. ఓ అన్సార్ ప్రజలారా! మీలో కొందరు ఎంత పుణ్యాత్ములుగా ఉన్నారనగా వారు అల్లాహ్ తఆలా ప్రమాణం చేసి ఏదైనా మాట్లాడినచో అల్లాహ్ తఆలా వారి మాటలను తప్పక పూర్తి చేస్తాడు. అమర్ బిన్ జమూహ్ (రజి) అటువంటి ప్రజలలో ఒకడు.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీకి చెందిన ఒక వృద్ధురాలి కుమారుడు యుద్ధంలో మరణించెను. ఆమె కృత్రిమ పద్ధతిలో గట్టిగా నవ్వుతూ ఈ వార్తపై తమ ప్రతిస్పందనను తెలిపెను. అప్పుడు ఈ మహిళ ఎంతటి సహనంను ప్రదర్శించెననే వార్త మంద్రించబడెను. వారు (రజి) ఇట్లనిరి. ఆమె గట్టిగా నవ్వింది. కాని ఆ నవ్వులో అంతర్గతంగా ఒక బాధ దాగి ఉన్నట్లు స్పష్టమగుతుంది. అనగా ఆమె లోలోపల ఏడుస్తుండెను. కాని ఈ అనుచరురాలి సంఘటన అలా లేదు. ఆమె దుఃఖంను ఆపుకోలేదు. ఆమె మనసులో ఏడ్వలేదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సజీవంగా ఉన్నారని ఆమె మనసులో కూడ ఆనందంగా ఉండెను. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. ఆ అనుచరురాలి సంఘటన చదివినప్పుడు నా మనసు ఆమె కొరకు గౌరవ, మర్యాదలతో నిండి పోతుంది. ఆ పవిత్ర స్త్రీని ముట్టుకొని, అనంతరం నా హస్తమును నా కండ్లకు అద్దుకోవాలని నా మనసు కోరుకుటుంది. ఎందుకనగా ఆమె నా ఆదర్శమూర్తి పట్ల తమ నిరుపమాణ ప్రేమను గొప్పగా నిలిపింది. అల్లాహ్ తఆలాకు పోటీగా వారు తల్లిదండ్రులు, సోదరీమణులు, సోదరులు, భార్యలు, భర్తలను లెక్క చేసేవారు కాదు. వారితో వారి దేవుడు రాజీపడాలనే ఒకే ఒక విషయం వారి ముందెండును. అందుకే అల్లాహ్ తఆలా వారి కొరకు “రజియల్లాహు అన్హు” అని పలికెను.

ఒక చరిత్రకారుడు ఇట్లు వ్రాసెను. నిస్సందేహంగా మదీనావాసుల ఆపద చాలా బాధాకరంగానే ఉండెను. కాని ఈ బాధను ఎదుర్కొనుటలో మక్కా మరియు మదీనాలో చాలా వ్యత్యాసముండెను. మక్కా అన్యారాధకులు బదర్‌లోని తమ ఆపదలను కొంత బలహీనత, ఆందోళన, గాబరాతో ఎదుర్కొన్నారు. కాని మదీనా వాసులు తమ ఉహద్ బాధను సాటిలేని సహనం, విశ్వాసం. ఓర్పు, ధైర్య సాహసాలతో ఎదుర్కొన్నారు. ఉహద్‌లో ముస్లింలకు చాలా నష్టం కలిగినది. కాని వారి ఈ నష్టం సాటిలేని సహనం, ఓర్పు, విశ్వాసం, స్థిరత్వం, ధైర్య రూపంలో కనిపించెను. మదీనా సైనికులకు ఉహద్‌లో కలిగిన నష్టం వలన మదీనా వాసులలో ఆందోళన, గాబరా, బలహీనత గల ఎలాంటి సంకేతం కనిపించలేదు.

మిగతా వివరాలు తర్వాత తెలుపబడును. ఇన్షాఅల్లాహ్.

పాలస్తీనా ప్రజల కొరకు దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారి కొరకు సౌలభ్యములను కల్పించుగాక! శత్రువు తమ నీచాతి నీచమైన ఆలోచనలు, చర్యల ద్వారా వారిని నాశనం చేయుటకు సంకల్పించాడు. పెద్ద శక్తులు యుద్ధంను నిలువరించే బదులు దానిని విస్తరింపజేయుటకు ప్రయత్నిస్తున్నాయి. అల్లాహ్ తఆలాయే వారి చర్యలను నిలిపివేయగలడు. అందుకే బాగా దుఆలు చేయండి.

ఇదే విధంగా సాధ్యమైనంత వరకు స్వచ్ఛంద సంస్థ ద్వారా వారికి అన్నపానీయాలు లేదా

మందులు మొదలగునవి లేదా మరో రకమైన సహాయం అహ్మదీయులు చేయవలెను. తమ పరిధిలో వారి హితం కొరకు దౌర్జన్యంను అంతం చేయుటకు కూడ కృషి చేయవలెను. మీరు పెద్ద పొరపాటుకు పాల్పడుతున్నారని నచ్చ చెప్తూ రాజకీయ నాయకులకు ఉత్తరాలు పంపండి. దుఆలు చేయుటకు, తమ ఆధ్యాత్మిక స్థితిగతులను మెరుగు పరచుకొనుటకు అల్లాహ్ తఆలా పాలస్తీనీయులను అనుగ్రహించుగాక!

ఉక్రెయిన్ మరియు రష్యా యుద్ధంలో కూడ ఐరోపా, అమెరికా నేరుగా పాల్గొంటాయనే వార్తలు వస్తున్నాయి. దీనితో కూడ ప్రపంచ యుద్ధ ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయి. కనుక ప్రపంచంను వినాశనం నుండి అల్లాహ్ తఆలా రక్షించాలని కూడ దుఆ చేయండి.

ఇంతకు ముందు నేను చెప్పినట్లు మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె (రహ్మ) కూడ అణు దుష్ప్రభావాల నుండి రక్షించుకొనుటకు ఒక మందును సూచించినట్లు జాగ్రత్తలను పాటిస్తు ఒక్కొక్క కోర్స్ మూడు మూడు సార్లు మరొక్కసారి తీసుకోవలెను. ఇదే విధంగా అహ్మదీయులు గృహాలలో రెండు మూడు నెలలకు సరిపడు ఆహార పదార్థాలు నిల్వ పెట్టుకోవలెను. ప్రత్యేకంగా ప్రత్యక్ష్యంగా యుద్ధ ప్రమాదమున్న ప్రాంతాలలో. యుద్ధం జరగకున్నా దీని వలన లాభమే కలుగుతుంది. యెమెన్ అహ్మదీయుల కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా త్వరగా వారి విడుదలకు ఏర్పాట్లు చేయుగాక! అభివృద్ధి పేరిట ప్రపంచం మలిన వస్తువులలో పడకుంగా అల్లాహ్ తఆలాను గుర్తించుటకు అల్లాహ్ తఆలా ప్రపంచానికి సద్బుద్ధి ప్రసాదించాలని కూడ దుఆ చేయండి. ముస్లిం దేశాలను కూడ న్యాయంపై నిలుపుతు ఐక్యమగుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలా సందేశంను మనం ప్రతి ఒక్కరికి అందించుటకు అల్లాహ్ తఆలా మనందరిని కూడ అనుగ్రహించుగాక!

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ గౌ॥ తాహిర్ ఇఖ్బాల్ చీమ గారు తండ్రి ఖిజర్ హయాత్ చీమ గారు సదర్ అహ్మదియ్య జమాఅత్ చక్ చౌరాసి ఫతహ్‌పూర్ జిల్లా బహావల్‌పూర్ అమరులైన సంఘునను ప్రస్తావించారు. వారు మార్చి 4వ తేదీన అమరులైనారు. హుజూరె అన్వర్ ఇట్లు దుఆ చేసిరి. అల్లాహ్ తఆలా అమరుని స్థాయి అంతస్తులను పెంచుగాక! కరుణ, క్షమాగుణంతో వ్యవహరించు గాక! కుటుంబ సభ్యులకు మంచి సహనం కల్పించుగాక! వారి సత్కార్యాలను కొనసాగించుటకు వారిని అనుగ్రహించుగాక! జుమా నమాజ్ తర్వాత అమరుని పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని కూడ హుజూరె అన్వర్ ప్రకటించిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ - وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا - مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ - وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ - عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ - يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ - اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ -

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*